**మే** నెల. గాలి స్తంభించి వుక్కతో మనిషిని వుక్కిరి బిక్కిరి చేసింది గత సంవత్సరం. కాని యిప్పుడు దుర్మార్గుడు అకస్మాత్తుగ మంచివాడైపోయినట్లు పగలంతా ఎండ పండు మిరపకాయలా కాసినా రాత్రిళ్ళు చల్లదనాన్ని ఎక్కడినుంచో తస్కరించి తెస్తున్నట్లు పిల్లగాలులు మెల్లమెల్లగా వీచసాగాయి

నాలుగు చెఱలా వ్యాపించిన మర్రిచెట్టు నీడలో భిక్షువులు — పాంథులు రేపటి రోజు చింతలేనట్లు నిర్భయంగ గాఢనిద్రలో మునిగి పోయారు గాలి + వాన — ఎండ — గాడ్పులు వచ్చినా భీతిచెందనట్లు, సిమెంటు మిద్దెల్లో కాపురమున్నట్లు పక్షులు సేదతీరాయి

**పెద్ద కథ**

రాత్రి ఆ చల్లటి వేళలో 'పునీత' కళు విప్పింది వేగుచుక్క కళ్లల్లో పొడుచుకున్నట్లయింది వేసవిలో మబ్బులు లేని ఆకాశం అతినీలంగ — నీలాల దుప్పటిపై ముత్యాలు కుమ్మరించినట్లు చిన్నవి — పెద్దవి — మరీ పెద్ద నక్షత్రాలు మిణుక్ మిణుక్‌మంటూ దేవుని నీడలోవున్న దేవతల్లా నవ్వుతున్నట్లున్నాయి గాఢంగా నిట్టూర్చి ప్రక్కకు ఒత్తిగిల్లింది ఆ ప్రక్క మరోమంచంపై 'అతను' పడుకున్నాడు నేరుగా గుండెలమీద చేతు లుంచుకొని పీలుస్తున్న ఆ గాలి మత్తు కలిగిస్తున్నట్లు మత్తుగా గాఢనిద్రలో

# మనిషి నీడ

## చిట్టారెడ్డి సూర్యకుమారి





# ధర్మపథం

బులుసు వెంకట రమణయ్య

మోక్షాన్నికోరేవారు ఒక్కచోట కూర్చుంటే అది ఎంత మాత్రం లభ్యం కాదు దానికి కావలసిన వాటినిగురించి తెలుసుకుని, తత్సాధనకోసం ప్రయత్నించవలసి ఉంటుంది

దేనిని సాధించడానికయినా శరీరం మొదటి సాధనం దాన్ని భద్రంగా కాపాడుకోడానికి ఆహారం ఎంతో అవసరం ఆ ఆహారాన్ని సంపాదించడానికి ఏదయినా పని చెయ్యాలి ఆ పని దోషరహితంగా మాత్రం ఉండాలి ముముక్షువు యెప్పుడున్నా చెడ్డ పనులకు

## ముముక్షువు ఏమి చేయాలి ?

చాలా దూరంగానే ఉండాలి

ఇట్టి ఆహారంవల్ల ప్రాణాలను రక్షించుకొనడం సాధ్యమవుతుంది

ప్రాణాలను ఎందుకు రక్షించుకోవాలి ? అనే ప్రశ్నకే అవకాశం ఉండదు ప్రాణాలను కాపాడుకుంటూ ఉన్నప్పుడే తత్వాన్నిగురించి ఆలోచించడం సాధ్యమవుతుంది

అయితే- ఈ తత్వ జిజ్ఞాస ఎందుకు ? అనే సందేహం కొందరికి కలుగక మానదు తత్వాన్ని తెలుసుకుంటే- ఆత్మ స్వరూపం తెలుస్తుంది దానివల్ల దుఃఖమూలమైన జన్మపరంపర నశిస్తుంది ఆ తత్వావగతి వల్ల మరి యెట్టి దుఃఖమున్నా కలిగనే కలిగదు

ఈవిషయాన్ని ఈశ్లోకం వివరిస్తున్నది—

'ఆత్రాహారార్థం కర్మ కుర్యాదనింద్యం
కుర్యాదాహారం ప్రాణ సంధారణార్థమ్,
ప్రాణాః సంధార్యాస్తత్వ జిజ్ఞాసనార్థం
తత్వం జిజ్ఞాస్యం యేన భూయో న
దుఃఖమ్'

ఈ ప్రపంచంలో మోక్షాన్ని కోరేవాడు మొదట ఆహారం సంపాదించడానికి నిర్దుష్టమైన కర్మను — అంటే జీవనానికి ఉపయోగించే మంచి పనిని చేపట్టాలి తన ప్రాణాన్ని రక్షించుకోడానికి ఆ ఆహారాన్ని స్వీకరించాలి తత్వాన్ని తెలుసుకొనుటకై తన ప్రాణాలను కాపాడుకోవాలి ఆ తత్వాన్ని చక్కగా అర్థం చేసుకుంటే ఇక దుఃఖమనేది ఉండదు— అంటే తత్వాన్ని గ్రహించినవాడు ఎట్టి దుఃఖానికీ లోనుకాకుండానే ఉండగలడు

మానవ జన్మ ఎత్తినందుకు తగిన ప్రయోజనం ఆత్మతత్వాన్ని అవగాహన చేసుకోవడమే అని గ్రహించవలసి ఉన్నది

---

## మనిషి నీడ

వున్నాడు ఆ సురి వెలుతురులో నుదురు — ముక్కు అందంగ కనుపిస్తున్నాయి అతని పొడుగుకు మంచం చాలనట్లు కురుచగవుంది, అతని అందం కాని, భారీతనం కాని ఆమె మనస్సును తాకలేదు అతను తన భర్త అన్న తలంపే పునీత హృదయాన్ని కృంగజేస్తున్నది దీర్ఘంగ వెలువడిన నిట్టూర్పుతో భారం వదిలినట్లుగా కళ్ళు మూసుకుంది

దేవుని నీడలోవున్న సూర్య చంద్రులు — నక్షత్రాలు శూన్యంలో ఏ అధారంలేక వ్రేలాగుతున్నా గతులు తప్పక నిర్భయంగ తమ కాలాన్ని కర్తవ్యాన్ని జరుపుతున్నాయి, భూమి వున్నంతవరకు అవి వుంటాయి పక్షుల కున్నంత నిర్భయత తనకు ఈ మనిషి నీడలో వుందా ?

తూర్పు తెల్లబడింది వేగుచుక్క కనుమరుగైంది శివుని మూడో నేత్రంలా సూర్యుడు ఎర్రముద్దగా నిల్చున్నాడు

''ఇండియా ఆటంబాంబును ప్రేల్చింది'' బ్రష్ నోట్లో పెట్టుకొని పేపరు రెండు చేతుల్తో పట్టుకొని గబగబ వంటగదిలోకి వచ్చాడు అతను అపూర్వమైన వార్త విన్నట్లు పాలు పొంగిపోతున్నా అతనివైపుకి తిరిగింది పునీత ఉద్వేగంతో అతని ముఖం కందిపోయింది భర్త ముఖం చూడగానే అతనే ఆటంబాంబై తన జీవితాన్ని పేల్చేసాడన్నట్లుగ నిల్చుండిపోయింది

''అమ్మో! అమ్మో! .. ఆడది'' ఆ స్వరంలో మెచ్చుకోలు వీధివాకిట్లోకి వెళ్ళిపోయాడు.


కాఫీగ్లాసు పట్టుకొని హాలులోకి వచ్చింది అతను బయట వీధిలో యింకా యిరుగు పొరుగువారితో రాజకీయాలు చర్చిస్తున్నాడు అందరిలో అతని కంఠస్వరం మంద్రస్వరాన వినులకింపుగా వి వస్తూ వుంది కాఫీ గ్లాసు పట్టుకొని వెనక్కి వెళ్ళిపోయి గిన్నెలో పోసి మూతపెట్టి కుంపటి ప్రక్కన వుంచింది ఇడ్లీ పాత్రక్రింద బొగ్గు కణికలు ఎర్రగ మిర్రి మిరి తనవైపు చూస్తున్నట్లని పించింది అంచేతికి చెంపనానించి వాటివైపు చూస్తూంటగానే మనస్సు గతంలోకి వెళ్ళింది.

* * *

కాలేజీ ఆవరణనుంచి బయటికి వచ్చిన పునీత నీరెండలోనిల్చుని అతన్ని యధాలాపంగా చూసింది ఎరుగాలికి కదిలిన వెంట్రుకలను సరిచేస్తూ వంతెనపై నిల్చున్న అతని పెదాలు పలకరింపుగ చిన్నగ నవ్వాయి అతని గురించి ఆలోచిస్తూ ముందుకి సాగింది

ఒకటి కాదు రెండు సంవత్సరాలనుంచి అతను అలా నీడలా వెన్నంటి వున్నాడు కాని ఎందుకో తన మనస్సు ఆ వైపుకే మొగ్గటం లేదు ఇంటి గలావిడ పొగిడే అందం-అణకువ ఆన కళ్ళకూ కనిపిస్తున్నా మనో నేత్రానికి మరేదో గోచరిస్తున్నట్లు తనను హెచ్చరిస్తున్నది ఆ కన్నులు తనవైపే మక్కువను కురుపిస్తున్నా ఏదో మోసం దాగి వున్నట్లు, పరిచయానికంటే ముందొక్క అడుగుముందుకు వేయనంటున్నది హృదయం.

''పునీతా! కట్నం కానుకలు లేకుండా పెళ్ళాడటానికి వస్తుంటే ఇక్షే సంబంధాన్ని సంబంధాన్ని వదులుకోకు, అబ్బాయి మంచి




వాడే ఏ దురలవాటు లేదు ఆఫీసు మేనేజరు మీ బాబాయికిచెప్పాడు'' అంది యింటిగలావిడ.

''నీతా! బాగా ఆలోచించు అతను గ్రాడ్యుయేటు యు డి సి. ప్రమోషన్లు రాకపోవు ప్రయత్నిస్తే అంతకంటే మంచి ఉద్యోగం రాకపోదు ఇంతకంటే పెద్ద సంబంధాలు వచ్చినా కట్నం యివ్వాలి ఇచ్చే తాహతు వుందా! తల్లి తండ్రులు వున్నారా! మా అక్క డాక్టరైనా పాతికవేలు కట్నం యిస్తేగాని పెళ్లికాలేదు వచ్చిన ఈ సంబంధాన్ని చేసుకుంటావో యింకా ఏవో ఆశలు పెట్టుకొని వోల్డు మెయిడ్ అయిపోతావో ఆలోచించు'' అంటూ పోరుతూనే వుంది కోలెక్చరర్ సీతాలక్ష్మి

''నీతి! గోపాలంగారిని నీవు చేసుకోవా! చెప్పు నేను చేసుకుంటాను'' అంది ఒక స్నేహితురాలు

''మిస్ పునీతా! నీ అక్కగా, అమ్మగా సలహా యిస్తున్నా అతను నాతో మాట్లాడాడు. పెళ్లి చేసుకుంటానన్నాడు మీవాళ్లకి వ్రాయనా! ఎప్పటికైనా పెళ్లి చేసుకోవాల్సిందేగా! ముందు వచ్చిన సంబంధాల్ని కాదనుకుంటే తర్వాత వచ్చేవి యింతకంటే మంచివని గ్యారంటీ ఏముంది. నవ్వుతూ చూడకు ఏం! నన్స్‌లో కలిసిపోయే ఉద్దేశం వుందా! వుంటే మా తం మానుకో...'' అర్థోక్తిగా ఆగిపోయింది ప్రిన్సిపాల్ మిస్ ఏం జలీనా.

ఇంటికి చేరుకోగానే ఆలోచనలు కట్టిపెట్టి తనగదిలోకి వెళ్లిపోయింది.

## మనిషి నీడ

పునీతకు తండ్రిలేరు యం ఏ. లో వుండగా తల్లిపోయింది అక్క, అన్నవున్నారు వారి వారి సంసారాలు చూసుకుంటూ ఎవ్వరి మీద ఆధారపడనవసరం లేకుండ వెంటనే ఉమన్స్ కాలేజీలో వుద్యోగం దొరికింది. కాలేజీకి దగ్గర్లో లక్ష్మినరసమ్మ క్వార్టర్సులో గది అద్దెకు తీసుకుంది. చిన్న వసారా – హాలు– వెనుక మరో చిన్నగది అదే బాత్ రూము వంటగది ఇద్దరేసి వుండవచ్చు ఉద్యోగం చేసే అమ్మాయిలపై ఆనరరీ వార్డెన్‌గా ఆ యింటి గలామె అజమాయిషీ చేస్తుంది అమ్మాయిలు ఆ వార్డెనుకి కాస్త భయపడుతూనే వుంటారు ఎప్పటి విషయాలు అప్పుడు ప్రిన్సిపాల్‌కి చేరవేస్తుంటుందని. ప్రవేటు కాలేజీ కనుక ఎప్పుడైనా వుద్యోగం వూడిపోతుందని భయపడుతుంటారు

తలుపు తెరిచిన పునీతను చూసి సరోజ లోపలికి వచ్చి ''ఏం నీతా! తలుపులు బిగించుకొని లోన వున్నావు. వార్డెన్‌గారు పిలుస్తున్నారు'' నవ్వుతూ అంది.

''అక్కడ గోపాల్ వున్నాడా!'' అని అడగబోయి వూరుకుంది పునీత చెరిగిన తలను సరిచేసుకోకుండానే వెళ్లింది తల వంచుకొని వెళ్లిపోతున్న గోపాల్ కనుపించాడు

ఏ నెపంతో అతనిని తప్పించుకోగలదు. అతని ప్రేమ–నిరీక్షణ నిజమైతే ఈ అవకాశాన్ని కాలదన్నుకున్నట్లవుతుంది. మరి అతను నమ్మదగిన మనిషికాదు అంటుందే మనస్సు. తనను తాను ప్రశ్నించుకుంటూ వెళ్లింది.

హాలులో మంచంపై కూర్చున్న లక్ష్మీనరసమ్మ ''ఏమ్మా పునీతా మీ వాళ్లకి వ్రాశావా! ఏ సంగతీ చెప్పు అబ్బాయి గోపాలంకి ట్రాన్సఫర్ వస్తుందట ..'' తలవంచుకొని కూర్చున్న పునీతను చూస్తూ '' చూడమ్మా! పునీతా! నీకు వుద్యోగం వుంది నీ బ్రతుకు నీవు బ్రతుక గలవు మరిద్దరిని పోషించ గలవు అవునా! నీకూ అన్న–అక్క వున్నారు. ఎంతమంది వున్నా ఎంత ఐశ్వర్యం వున్నా ఆడదానికి మగవాని నీడ అవసరం తల్లీ! భర్త నీడలో భార్య చల్లగా కాలం వెళ్ళబుచ్చాలి పసుపు కుంకుమలతో బ్రతకాలి చూస్తున్నావుగా ఆ కమల విమల వాళ్లని తల నెరిసిపోయింది. పెళ్లయిందా! నీలాగే వాళ్ళూ మొదట్లో పెళ్లి వద్దు అన్నారు ఇప్పుడు కావాలంటే అవుతుందా! పెద్దవాళ్ల మాట కాదనకు మీ వాళ్లకి వుత్తరాలు వ్రాయి .. వుత్తముడి మనసు నొప్పించకు ఆ అబ్బాయి మాటకి తల్లితండులు కాదనరంట ''అంది

పునీత ఆ రాత్రి అన్నకు, అక్కకు వుత్తరాలు వాసింది తిరుగు టపాలో అన్న దగ్గర నుండి వుత్తరం వచ్చింది పని వత్తిడివల్ల రాలేకపోతున్నట్లు వ్రాసి ''పెళ్లికి తొందరేమి వచ్చింది. పెద్దవాళ్లు చూసి చేసేదాక ఆగాలి. నీ పెళ్లి బాధ్యత మా పైన వదులు'' అని వ్రాశాడు ఉత్తరం ఆఖరులో ''వంటవదానికి జబ్బు చేసింది మీ వదినకు నెలలు నిండాయి. జీతం రాగానే రెండువందలరూపాయలు పంపవలసింది'' అని వ్రాశాడు

పునీత భుజంపైనుండి ఆ వుత్తరాన్ని చదివిన విజ్జి ''నీకు పెళ్లవటం ముఖ్యంకాదు వాళ్ళకి నీ డబ్బు కావాలి నీతా! ఈ జన్మలో నీకు వాళ్ళు పెళ్లి చేస్తారంటే నేనునమ్మను. నెలనెలా నీవు పంపుతున్న వంద వాళ్లకి నీ పెళ్లయినాకకూడ పంపుతావా...?''అంది.

'ఆలోచించ వలసిన విషయమే' అనుకుంటూ యింటికి వెళ్లింది. వరండాలో కూర్చున్న అక్క పునీతను చూసి లేచి ''చెల్లి!'' అంటూ చేతుల్లోకి తీసుకొంది. ''ఆంటీ! ఆంటీ!'' అంటూ అక్క పిల్లలు పునీతకు వూపిరి ఆడనీయలేదు. తన వాళ్లని చూడగానే పునీతకు ఎక్కడలేని బలము, ధైర్యం వచ్చాయి. అక్క తెచ్చిన తినుబండా

# మా 'హాస్టల్'

పి వి యస్ మహేశ్వర్

**నాంది**

హాస్టల్లో బ్రతికేవారి బ్రతుకులు,
దూరపు కొండలపై నుండే గతుకులు,
ఆ మాటనడానికివిగో కారణాలు
ఇందు నిజాలు అక్షరాల పదహారణాలు,

**ప్రస్తావన :**

కష్టాలన్నీ చవిచూచే హాస్టలర్లం
ఒంటిగా బతకడంలో మాస్టర్లం
కాబోయే ఇంజనీర్లం
అవబోయే బలాదూర్లం

**ఇక మా కష్టాలు**

పరమేశా గంగ విడుము ...
మాకు కొళాయిల్లోంచి ఒదుల్తాడొకడు నీళ్ళు
అప్పుడప్పుడూ బద్దకంవేసి తిప్పడు పంపు కీళ్ళు
నీళ్ళులేకమండిపోతూంటుంది మాకు ఒళ్ళు
ఏంచేస్తాం దాన్తోనేతగలేస్తాం మా ఒంటికుళ్ళు

**జనాభా సమస్యలేక రైల్వే కంపార్ట్‌మెంట్**

మారూంలో వుండాల్సింది ముగ్గురే ముగ్గురు
కానీ అఫీషియల్‌గా వుండేది నలుగురు
అనఫీషియల్‌గా చూస్తే ఐదుగురు
సప్లిమెంటరీపరీక్షల టైంలో ఎందుకులేగురూ.

**తిండి గొడవ**

ఏ నెలలో నైనా వచ్చిందంటే ట్వంటీథర్డు
మెస్‌బిల్లులతోనిండివుంటుంది మా నోటీసు బోర్డు
మెస్‌లో తిండికావాలంటే చూపాలి కార్డు
ఇది ఇచ్చే మాక్యాషియర్ ఆ రెండ్రోజులులార్డు

**పుస్తకాలు జాగ్రత్త**

రూంలో లేకుండా తెరచివుంచితే ర్యాక్స్
మళ్ళీ కనిపించవు వి పి పి తెప్పించుకున్న బుక్స్
ఏం చెప్పమంటారు పరీక్షల్లో ఎలా పాట్లు
తీసుకుపోతే బుక్స్ మా క్లాస్ మేట్లు

**కామా**

ఇంతటిలో అవలేదు మా కష్టాలు
అవన్నీచెప్తే మాకెన్నో నష్టాలు
అందుకే ఇవి ఇంతటితో సమాప్తం
రాస్తాను మళ్ళీ కలిగితే ప్రాప్తం

---

రాలు అందరికీ పంచింది ఆరోజు అక్కతో సినిమాకి వెళ్ళింది పిల్లలకి గౌన్లు కొన్నది వారు కావాలన్న ఆటవస్తువులు కొనిచ్చింది దాచుకున్న డబ్బు కాక అప్పుచేసి వారిని సంతోషపెట్టింది చెల్లి బంగారునిధిలాగ అక్క కళ్ళకి కనుపించింది పిల్లలు నిద్ర పోయాక పునీతను అడిగింది "అబ్బాయి పేరేమిటి?" అంటూ వివరాలన్నీ అడిగింది.

తెలిసినంతవరకు చెప్పి "కొన్ని యింటి గలావిడకు తెలుసు అడుగు" అన్నది

అన్నీ విని చివరికి "పునీ! నీకు తెలియని దేముంది? పెళ్ళి చేసుకొని సుఖపడి ఎరుగను మీ బావ సంగతి తెలిసిందేగా. అమ్మ వున్నంతకాలం నాకు హాయిగా జరిగి పోయింది అన్న అమ్మ కాలేడుగా మా ఆయనకి వచ్చే జీతంలో ఈ కరువు రోజుల్లో పిల్లలకి కడుపునిండా పెట్టగలిగితే అదృష్టమే! ..." ఇలా ఎన్నో చెప్పుకు పోతున్న అక్కపై జాలిపడుతూ నిద్రా భారంతో కళ్ళు మూసుకుపోతూండగా వింటూ వుంది చివరివాక్యం విన్న పునీత వులిక్కిపడి కళ్ళు విప్పారించి "అక్కా ?!!" అంది "అవునే పునీ! నీవు బావని చేసుకో.. మన జీవితాలు హాయిగా వెళ్ళబారుతాయి మీరిద్దరు నిక్షేపంగా సంసారం చేసుకొంటూంటే నేను మీకు వండిపెట్టుతాను ఆయనకేం మగవాడు పిల్లల్ని కని నేనే యిలా వున్నాను అప్పటిలాగే వున్నారు ఆయన"

ఇక వినలేక 'శ్రవణేంద్రియాలను

# మనిషి నీడ

బంధించిపెట్టే శక్తివుంటే' అనుకుంటూ కళ్ళు మూసుకుంది

మాట్లాడుతూ, మాట్లాడుతూ అక్క గుర్రు పెట్టింది కాని పునీతకు నిద్రదూరం అయింది

వున్న రెండ్రోజులు చెప్పిందే చెప్పి ఏడ్చి పోరింది తన తోడబుట్టినదాన్ని చూస్తుంటే అసహ్యమనిపించింది పునీత నిర్ణయం విన్న అక్క శపిస్తూ "ఇంతవరకు వున్న బంధం తెగిపోయింది నన్ను, నా బిడ్డల ముఖమైనా చూడలేదు నీ వెటుపోతే నాకేం! ఎవడ్ని చేసుకొంటే నాకేం!" అంది

కాలేజీనుంచి వచ్చిన పునీతకు అక్క వెళ్ళి పోయిన జాడలు కనుపించి తేలిగ్గా నిట్టూర్చి లోపలికి వెళ్ళింది బట్టలు మార్చుకుందుకు పెట్టె తీస్తే అందులో చీరెలు తక్కువైనట్లు కనుపించి జాలిగా నవ్వుకుంది తర్వాత పెట్టె అడుగునవున్న బంగారు గాజులు — ముత్యాల దండ కనపడకపోతే 'మనుష్యులు యింతేనా?' అన్నట్లుగ నవ్వుకుంది తనకున్న ఆత్మీయులు ఎలాంటి వారో తెలిసి వచ్చి ఒకలాటి ఉదాసీనత ఆవరించింది

మొట్టమొదటసారిగా లక్ష్మీనరసమ్మ యింట్లో పెళ్ళి విషయాలు మాట్లాడుతూ "రిజిష్టరు మ్యారేజ్ చేసుకుందాము" అంది పునీత గోపాల్‌తో "నీ యిష్టం" అన్నాడు కాని కాఫీ కప్పులు తెచ్చిన లక్ష్మీనరసమ్మ ముఖం చేటంత చేసి "పునీతా! మేమంతా లేమా! రిజిషరు మ్యారేజ్ ఎందుకు? చక్కగ ఇక్కడే పందిరివేసి మేమందరం మీ పెళ్ళి చేయమా!" అంది గోపాల్ దగ్గరవుండి పందిరి వేయించాడు అతని శ్రద్ధ చూసి ఈర్ష్య పడ్డారు చాలమంది పెళ్ళికి కాలేజీ స్టాఫు అటుగోపాల్ ఆఫీసు వాళ్ళూ వచ్చారు లక్ష్మీనరసమ్మ దగ్గరవుండి పెళ్ళి తతంగమంతా నడిపించింది వార్డెన్‌గారి మంచితనాన్ని అందరూ వేనోళ్ళ పొగిడారు

ఒడుదుడుకులు లేకుండా గడిచి పోతున్నది సంసారం లక్ష్మీనరసమ్మకి జీవితాంతం ఋణపడి వుంటుంది, ఆ మాటే అన్నది ఆమెతో. పునీత తల నిమురుతూ "పిచ్చిపిల్ల" అంది ప్రేమగా

గోపాల్ తక్కువైనవాడు కాదు గవర్నమెంటు కాలేజీలో ఉద్యోగం వేయించాడు. అందరూ అభినందించారు పెట్టె బెడ్డింగు సర్దుకుంటున్న పునీతను చూసి కళ్ళ నీళ్ళు తుడుచుకుంది లక్ష్మీనరసమ్మ

క్రొత్త వూరు—క్రొత్త కాలేజీ ఇక్కడ జీవితం క్రొత్తగానే వుంది తనతో ముగ్గురే ఆడ లెక్చరర్స్, తక్కినయిద్దరు అవివాహితలు తక్కినవాళ్ళు పురుషులు. పని తక్కువ జీతం ఎక్కువ ఎంతో తీరిక చిక్కినట్లయింది. గోపాల్ ఆ వూరికే ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు ఆ నెల జీతం అంతా ఎప్పటిలా గోపాల్ చేతిలో వుంచింది డబ్బుతో పాటు పునీతను అక్కున చేర్చుకున్నాడు పునీత సిగ్గు పడుతూనే తన అనుమానాన్ని భర్తకు

చెప్పింది. సంతోషాన్ని వెలిబుచ్చక పోగా ముఖం మాడ్చుకున్నాడు.

కుంచించుకుపోతూ "మీరు తండ్రి కావటం మీకు సంతోషదాయకం కాదా!" అన్నది నిశితంగా అతని కళ్లల్లోకి చూస్తూ.

"తండ్రిని కావటానికి యిష్టమే! కాని యింత త్వరలోకాదు. చూడు. యిప్పుడున్న నీ శరీరపు బిగువు-అందం అంతలోనే అంతం కావలసిందేనా! అప్పుడేం ఏం ముంచుకు పోయిందని...నీకో లెక్చరర్స్‌కి యింకా పెళ్ళి కాలేదు..."

మనస్సు నిరాకరిస్తున్నా అతని మాటల ప్రభావంకి లొంగిపోయి అతను తెచ్చిన మాత్రలు మింగింది.

'అనుమానమే కదా!' అని సరిపెట్టుకుంది. ఒకసారికాదు రెండుసార్లు విన్నది. 'ఇక మూడోసారి వినను' అని తీర్మానించుకున్నది.

ఈమధ్య కాలంలో పల్లెనుంచి పప్పులు, బియ్యం పట్టుకొని అత్తమామలు వచ్చారు. పునీతను చూశారు. మురిసిపోయారు. పునీతను మెచ్చుకుంటూ "అదీ వుంది. ఎందుకు. దీపపు సమ్మెటలా! చదువుకున్న దాని లక్షణాలు దానికి ఎక్కడనుంచి వస్తాయి..." లోలోన గొణుక్కుంటున్న అత్తగారి మాటలు అర్థం చేసుకునే లోపల గోపాల్ వచ్చాడు. కొడుకు పెట్టిన బట్టలు చూసుకుని మురిసిపోయారు.

మరో నెల పునీత యిచ్చిన జీతం తీసుకొని ఈల వేస్తూ బజారుకు వెళ్లాడు నెల సామానులు తేవటానికి. పునీత జీతం కవరులో వుంచి భర్తకు యిచ్చేస్తుంది. "మీ జీతం నా జీతం ఏమి చేశారు. ఎంత ఖర్చు అవుతుంది. ఎంత దాస్తున్నారు" అన్న ప్రశ్నలు వేయలేదు. వేసే అవసరమూ రాలేదు. ఒకసారి అక్క మగోసారి అన్న దగ్గరనుంచి ఉత్తరాలు వచ్చాయి ఏవో అవసరాలకి డబ్బు పంపమని. ఆ వచ్చిన ఉత్తరాలు గోపాల్‌కి యిచ్చింది నవ్వుతూనే అందుకున్నాడు. భర్త వాళ్లకి ఆ డబ్బు పంపే వుంటారని నమ్మింది.

సంధ్యవేళ జడవేసుకొని అద్దం పట్టుకొని వెలుతురులోకి వచ్చి నుదుట కుంకుమ దిద్దుకొనేవేళ ఓ ముసలాయన సంచి పట్టుకొని వాకిట్లో నిల్చుని వున్నాడు.

పునీత తలెత్తగానే "గోపాలం యింట్లో వున్నాడా ?" అన్నాడు పల్లెనుంచి వచ్చిన ఏ రైతో అనుకుంటూ 'బజారుకు వెళ్లారు" అంది. దగ్గర్లో వున్న బెంచిపై కూర్చున్నాడు. యిల్లంతా కలియ చూశాడు. నిశ్శబ్దంగ పరిశుభ్రంగ వుంది. రేడియో — పంకా— లోన మంచాలు చూశాడు పునీతను చూశాడు. పునీత ప్రక్కన తన కూతుర్ని నిలబెట్టి చూసుకున్నాడు. ఏదో అర్థం అయినట్లు తలూపుతూ వచ్చే నిట్టూర్పును ఆపుకొనే ప్రయత్నం చేయలేదు.

ఎదుటి ముసలతను అలిసిపోయినట్లు దాహం అవసరమన్నట్లు కనిపించగా కూజాలోని నీళ్లువంపి యిచ్చింది స్టీలు చెంబుతో. చెంబును కరచుకొని గట గట త్రాగి "ఆడ కూతురివి చదువుకున్న దానివి. ఉద్యోగం కూడ చేస్తుంటివి. మా 'గంగ'ని కూడ పిలిపించుకో. అది అట్లా వుసూరోమంటూ. వుంటే నీకు బాగుంటుందా! దాని ప్రాణం అంతా యిక్కడే మొగుడో మొగుడో అంటూ తీసుకుపోతా యిదో అదో అని దాటేస్తున్నాడు. పెద్ద పిల్లాడికి జ్వరం. కళ్లల్లో వత్తులేసుకుని కూచున్నది. ఎన్ని కబుర్లు పెట్టినా రాలేదు. నీవు ఆడకూతురివే — అల్లుణ్ని పంపకపోతే ఎట్లా ?..."

తలలో పూలు పెట్టుకోవటానికి పూలమాలని సరిచేస్తూ "ఎవ్వరు తాతా నీవు ? ఎవరు కావాలి ? గోపాలం అంటే ఏ గోపాలం?..." అంది నవ్వును దాచుకుంటూ.

"గుమస్తా గోపాలం — మావూరి — కరణంగారి అబ్బాయి."


ఛళుక్‌మని ఒక మెరుపు-షాక్ తిన్నట్లు స్తంభించిపోయింది. మనోనేత్రం కదిలినట్లు హృదయం కలుక్కుమంది.

పిచ్చిగ చూస్తున్న తన చూపుల్లోని ప్రశ్నలకు తన జవాబు ఏమి లేదన్నట్లు అంత మెత్తగానే వచ్చిన మామగార్ని మర్యాద చేశాడు గోపాల్.

మూడోనాడు జట్కాలోనుండి దిగింది గంగ. ఆమె దిగేలోపల యిద్దరు మగపిల్లలు ముందునుంచి దూకేశారు. తల్లి దిగినాక ఏడుస్తూ దిగలేక నించుంది పిల్లది. ఆ పిల్లని దించి పడుకున్న పదేళ్లబ్బాయిని చంకలోకి ఎత్తుకుంది. నలుగురి పిల్లల తల్లి — నల్లగ సన్నగ పొడుగ్గా వుంది. అంత హుషారుగ వుంది. గొంతు కంగ్‌మని మ్రోగుతున్నది. మాట్లాడుతుంటే రెండు పళ్లు పెదాలుదాటి ముందుకు వచ్చాయి. కిటికీలోనుంచి తప్పుకొంది పునీత.

లక్ష్మీనరసమ్మ-విజ్జీ— సీతాలక్ష్మి —మిస్ ఏంజలీనా— వారి ముఖాలు యిప్పుడు ఈ క్షణంలో చూడాలనిపించింది.

అతని అందమైన ముఖంలో దాగివున్న



దేదో, తనను భయపెట్టుతూ వచ్చిన దేదో ఈరోజు తెలుసుకుంది. తనకు కనువిప్పు కలిగింది యిప్పుడే! ఏమిచేయగలదు. ఏమిచేయలేదా! గంగ అతనితో మాట్లాడుతున్నది.

## మనిషి నీడ

ప్రతి ఆడది తన మగనితో మాట్లాడే మాదిరే. అతను మరో పెళ్లి చేసుకుని కాపురం చేస్తున్నట్లు ఆమెకు మొదటినుంచి తెలిసినట్లే వుంది. ఆ మాటల్లో విరుపులు లేక పోలేదు.

[ఇంకావుంది]



(గత సంచిక తరువాయి)

గంగ వచ్చిన మరుక్షణం నుంచే మొదటి భార్య స్థానాన్ని ఆక్రమించేసింది. తను నిర్మించుకున్న లోకం— తన సంసారం — భర్త— ఉద్యోగం యివన్నీ ఒక్కొక్కటి ఉల్కల్లా రాలిపోయి చివరికి తననుచూస్తున్న వారి కళ్లల్లో హేళన — మూలమూలలో నుండి తననుచూస్తూ గుసగుసలాడుకుంటూన్నట్లు— ఆ గుసగుసలు హోరెత్తి తనను ముంచేస్తున్నట్లు భావనలో ఉండిపోయింది. ఆ గదిలోకి వచ్చి హేంగర్‌కున్న బట్టలు తీసుకుంటూ వాలుకంటితో పునీతను చూశాడు.

ఈ గోపాల్ తన వెంటబడి పెళ్లాడిన యితను నలుగురుబిడ్డలతండ్రి— ఆ నల్లటి ఆకారంతో కాపురం చేశాడు. చేస్తున్నాడు. ఇతనే తనతో కాపురం చేశాడు... చేస్తాడు.

“అమ్మాయ్! అల్లుడికి యిదేం క్రొత్త కాదు. ఛీ! వాడి బ్రతుకంతే-! పెళ్ళికాకముందే మా గంగ జీవితం నాశనం చేశాడు. తప్పుకోలేక వూపిరి సలపక పెళ్లాడినాడు...” ఆ మాటలు సమ్మెట పోటుల్లా తగిలాయి అవి జ్ఞాపకం




వచ్చి ఏహ్య భావంతో గోపాల్ వైపు చూసింది. పునీతలో చెలరేగే భావాలు ఏమిటో వూహించ గలడు. మిడిగుడ్లేసుకొని అసహ్యాన్ని నింపుకున్న కళ్లతో చూస్తూంటే ఒక్కడుగులో మంచం దగ్గరకు వచ్చి చెంప చెళ్లు మనిపించాడు గోపాల్. తొంగిచూస్తున్న గంగనవ్వుతూ పక్కకి తప్పుకొంది.

పునీతలో తామర తంపరగా ఎన్నో ఆలోచనలు రాసాగాయి. తనగతేమిటి? తన జీవితం ఏమిటి? గుండె బ్రద్దలవుతుంటే ఓ రోజు వెళ్ళిపోయింది. లక్ష్మీనరసమ్మ ఒడిలో తలవుంచింది పునీతతోపాటు లక్ష్మీనరసమ్మ కన్నీరు కార్చింది. అంతకంటె ఆమె మాత్రం ఏమి చేయగలదు? ఒక మనిషిలో అంత మోసం దాగి వుందా? ఆశ్చర్యంలో మునిగిపోయింది.

‘చేతులు కాలిపోయాయి. ఏమి పట్టుకున్నా ఏం లాభం! అతని స్వంతింటో వాకా భాగ మున్నట్లే. తెలియక చేసినా తప్పు తప్పే’’ అని వాపోయాడు బాబాయి.

ఎంతకాలమని మరొకరి యింట్లో వుండ గలదు? అక్కదగ్గరకు వెళ్లి బావను పోషించుకుంటుందా? అన్న దగ్గరకు వెళ్లి సంపాదించి పెట్టగలుగుతుందా?

“భరుక్కున్నాక యిపిలించక తప్పదు. నీ భర్త దగ్గరకు వెళ్లు” అని లక్ష్మీనరసమ్మ చెప్పింది.

“ఆ నరకంలోకి నేను వెళ్లలేను బాబాయ్!” అని బావురు మంది. కాలేజీ నుంచి వచ్చిన తనకి సరైన భోజనం వుండదు సమయానికి తల దువ్వుకొను దువ్వెన వుండదు. ఏమి చేసినా —నేనున్నా అన్నే! రాత్రిళ్లు మాత్రం దగ్గర చేరే చర్మాను సహించటం మరీ కష్టం! భర్తకున్న 'పలుకుబడి' పునీతను చూశాడు లక్ష్మీనరసమ్మభర్త. తెలిసినవాళ్ళ ప్రయత్నాలు చేసి ఆ వూరు నుంచి ట్రాన్స్‌ఫర్ చేయించి ఆర్డరు కాగితం పునీత చేతిలో వుంచాడు.

తన బ్రతుకు తను బ్రతుకగలదు. కాని అతన్ని ఏమి చేయలేదు అతను చేసిన తప్పుకి శిక్ష తను అనుభవిస్తున్నది. ఇదా న్యాయం? ఎవరిని ప్రశ్నించాలి?

యాంత్రికంగా గడచిపోతున్నాయి రోజులు. జీతం తీసుకొని కాళ్లీడ్చుకుంటూ యింటికి వచ్చింది. ప్రక్కింటావిడ నవ్వుతూ లోనికి వచ్చి బ్యాగ్‌లోన వుంచి ముసిముసిగా నవ్వుతూ “మీ యింటాయన వచ్చాడు. ఎటో వెళ్లి నట్లుంది” అంది.

ఆ రాత్రి తన భర్త తనని రేప్ చేశాడని ఎవ్వరికి చెప్పుకోగలదు. వచ్చిన జీతం వచ్చి నట్లే అందుకొని పోతాడు. అక్కడ పిల్లల గొడవ—భార్య పోరు తప్పించుకొని పిల్లల్ని కనని గట్టి శరీరం కావాలనుకున్నప్పుడు రావటం.

సాఫ్ రూములో ఎవ్వరూ లేనప్పుడు తనలో తాను కుమిలిపోతుండగా మంద

# మజాగా, హుషారుగా, కసిగా యవ్వనాన్ని జుర్రుకోండి!

కసిగా చూకవలసి వచ్చినప్పుడు చప్పబడిపోయి ఊరుకుంటారా? మీ కోసం కాసుకున్న యవ్వనాన్ని జుర్రుకోండి. మీరు మాత్రం ఎందుకు వదులుకోవాలి? వేలునొక్కితే చాలు వెండి పూత గల మెరిసే బిళ్ళలు. నేటి టానిక్ రసగుళికలు. కాలం చేజారినా, మీరు బేజారు కాకండి. ఎడతెరిపి లేకుండా, శక్తితో, నిండుగా యవ్వనంతో పులకండి.

శక్తివంతమైన జీవనానికి

**ఒకాసా**


హార్మో-ఫార్మా లిమిటెడ్

లండన్-బెర్లిన్ వారి ఉత్పత్తి

(పురుషుల కోసం వెండి పూత గల బిళ్ళలు)


పేరెన్నికగన్న అన్ని మందుల దుకాణాల్లోనూ దొరుకుతుంది.

OKASA CO.PVT.LTD.,12K Gunbow Street, P. B. No. 396 Bombay-400001




VOLTAS

# సుఖ శీతల జీవితానికి...




**వోల్టాస్ నుంచి-చల్లబరచుటలో నం.1**

అనుమతిపొందిన వోల్టాస్ డీలర్ వద్ద లభించుచున్నది

మెస్సర్స్: శ్రీ భాస్కర ఆటో ఏజెన్సీస్,

సుభాష్ రోడ్డు, కాకినాడ- 533001.

Phone No. 4112.


# మనిషి నీడ

స్వరాన ఓ కంఠస్వరం పలికింది "మిస్ పునీతా?" అంటూ,

దయనంతా నింపుకున్న కళ్ళతో చూస్తున్నాడు 'రామ్ చరణ్' ఇంగ్లీషు లెక్చరర్. తెల్లని ధోవతి – లాల్చీలో అతి నిర్మలంగా వున్నాడు. సిగ్గుపడుతూ కన్నీళ్ళు తుడుచుకుంది. వెక్కి వెక్కి ఏడుస్తున్నట్లు అంత వరకు తనకు తెలియనేలేదు

అలా వారి పరిచయం స్నేహంగా మారింది మరో స్త్రీకి చెప్పుకోలేనివి కూడా స్త్రీగా రామ్‌గారికి చెప్పుకో గలుగుతుంది. అతని సౌదార్యంతో ప్రశమనం పొందుతుంది. పునీత కథ విన్నవాళ్ళు ఆమెపై దయ చూపకుండా వుండలేరు. మరొకరి దయతో తన జీవితం సుఖమయం కాగలదా?

చెయ్యి చురుక్కున కాలింది "అబ్బా!" అంటూ చూసుకుంది అప్పటి కప్పుడే గాజుల మధ్య బొబ్బ ఎక్కింది. సిగరెట్ పొగ వదులుతూ నిల్చుని వున్నాడు గోపాల్.

"రాముని ధ్యానంలో మునిగిపోయావా?" అంటూ నవ్వుతున్నాడు. ఆ వికృతమైన నవ్వు నరనరంలోకి ప్రాకిపోయి రక్తాన్నంత కలుషితం చేసినట్టు కలిగిన బాధ ముందు కాలిన బాధ కలుగలేదు.

మణికట్టుపైని బ్యాండేజీకి కారణం రామ్ చరణ్‌కి చెప్పలేక కళ్ళు వాల్చింది. మరో మాట పలుకకుండానే గబగబ వెళ్ళి పోయాడు. దీర్ఘంగా నిట్టూర్చింది. ఒక మనిషి మనస్సు అర్థం చేసుకొని సానుభూతి చూపించగల మనస్సున్న మనిషి అతను. ఓ మంచి స్నేహానికి కూడా నోచుకోలేదా?

* * *

ఆ రోజు శతం ఒంటరిగా ఉంటూ అనుకొంది 'రేపో మాపో వస్తాడు గోపాల్ చేతం ఏమీ కాదు. అటో యిటో తేల్చుకోవాలి గోపాల్ విషయం' అనుకొని యింటికి వచ్చింది. దీపారాధన ముగిశాక అనుకొంది. 'ఇంతవరకు గడిచిన జీవితంలో మధుర క్షణాలున్నాయా?' అని తలుపులు వేసి మంచంపై వాలింది. హృదయపు వాకిళ్ళు తెరుచుకుని ఏవో పదిలంగ దాచుకున్న తలపులు ఒక్కొక్కటిగా బయటికి రాసాగాయి.

ఆ రోజు పెనుకగా వెళ్లిపోయిన రామ్ చరణ్ మరలా నవ్వుతూ దగ్గరకు వచ్చాడు. సాయంత్రం.

తను స్నేహం ఓ పాఠంలా పోసుకోలు కబుర్లువారు చర్చించుకుంటున్నారని ఎంతో తేలికగా చెప్పాలని చూసినా గొంతు బిగుసుకుపొయ్యట్లయింది పునీతకు. ముఖం కందిపోగా భారంగా వాల్చిన ఆ కన్నుల వైపు చూస్తూ "నీతా!" అన్నాడు. చటుక్కున తల ఎత్తింది.

"నీవు... మీరు అపార్థం చేసుకోవద్దు. మీ కిష్టమైతే మిమ్మల్ని పెళ్లి చేసుకుంటాను... మీమీద నాకు ముక్కుప కలిగింది. మీ కిష్టంలేదా! ఓ స్నేహితుడిగా మిగిలిపోతాను" ఓ సమస్యను ఎప్పటినుంచో చర్చించుకొని ఓ పరిష్కారం దొరికినట్లు తేలిగ్గా చెప్పసాగాడు. "మీ అంగీకారం తెలుపండి చాలు. తక్కిన విషయాలు నేను చూసుకుంటాను" అతను పలుకుతున్నది అబద్ధంకాదని పునీతకు తెలుసు. ఆ స్వరంలో మోసంకాని తొందరపాటు కాని కనపడలేదు. అతని సమక్షంలో ఏ స్త్రీ అయినా నిర్భయంగ జీవిస్తుందన్న నమ్మకం కలుగుతున్నది.

"రామ్!" నోరారా పలికింది. "రామ్! పెళ్లి చేసుకొని మీ అంత మంచి స్నేహితుణ్ని పోగొట్టుకుంటానేమో! ... రామ్! మీ పెళ్లనిమావు — మీ స్నేహము నాకు శాశ్వతంగ వుండనీయండి" అంది.

"నీలాటి, స్నేహమయి దొరకటం అపూర్వం. భార్యగా పొందటం భాగ్యం! అంత అదృష్టం అందరికీ కలుగుతుందా!.." అన్నాడు. అతని కన్నులు మిల మిల మెరిశాయి ఆ మాటలు పలుకుతున్నప్పుడు.

ఆ క్షణాలు మధురమైనవి కావా?...

తలుపు దబదబ బాదుతున్నారు. తాళి కట్టిన భర్త గోపాల్ వచ్చాడా! అతని తలంపే శరీరాన్ని వణికిస్తున్నది. అతి మెల్లిగా వెళ్లి తలుపు తీసింది. టెలిగ్రాం పట్టుకొని నిల్చునివున్నాడు పోస్టు మెసెంజరు.

టెలిగ్రాం ఎక్కడనుంచి? అక్క-అన్న బాగున్నారా? లేదా?

కీడును శంకిస్తూ సంతకం చేసి అందుకుంది. చదివిన అక్షరాలనే మరల మరల కూడ బలుక్కుంది. ఇది నిజమా? గుండెపోటువచ్చి గోపాల్ మరణించాడా? గోపాల్ యిక లేడా? కన్నీళ్లు చెంపలమీదుగా కారుతున్నాయి. తను ఏడుస్తున్నది ఎందుకు? భర్త అనబడిన గోపాల్ చనిపోయినందుకా... ఏమో?! ... ...

రిజిష్ట్రారు ఆఫీసు ముందుకువచ్చి నిలబడలేనట్లు శక్తి అంతా ఎవరో లాక్కుపోయినట్లు కూర్చుండిపోయింది పునీత. తన ప్రక్కదృఢంగ — ఎత్తుగ నిలుచున్న రామ్ చరణ్ జబ్బపట్టుకొని లేపాడు. పునీతకళ్లకి వట వృక్షపు నీడలో విశ్రమించిన బిడ్డలు— పక్షులు కనిపించాయి.

'ఈ మనిషినీడలో తను పూర్తిగా మనసా వాచా కూడా విశ్రమించవచ్చు' అని తలచింది.

*　　*　　*


పెళ్లిరోజు పూలమాలలతో తాము తీయించుకున్న ఫోటో తదేకంగా చూస్తూ వుంది పునీత. ఈ రెండు నెలలలో పూర్తిగా పదిజన్మలకు సరిపడ్డ ఆనందాన్ని పొందిన అనుభూతితో మనస్సు నిండిపోయింది. పాత పరిసరాలకు దూరంగా తను నూతన దాంపత్య జీవితం ప్రారంభమైంది. పునీత యిప్పుడు పనిచేయటంలేదు. "నా భార్య పనిచేసే అవసరంలేదు. నా భార్యని-నా బిడ్డ అని నేను పోషించుకోగలను. ఉద్యోగం అవసరమున్న మరో ప్రాణి నీ వుద్యోగం అందుకోనీ! నీ సమయం—నీ మనస్సు నా కొరకే వినియోగించు." ఆ మాటలతో పన్నీటితో స్నానం చేసినట్లయింది. విశాలమైన హృదయంపై అంతకంటే మంచి హృదయంపై వాలిపోయింది.

(ఇంకా వుంది)


ఉత్తమ దర్శకుడి అత్యుత్తమ దర్శకత్వం!
దేవుడు చేసిన పెళ్లి







# మనిషి నీడ

**చిట్టిరెడ్డి సూర్యకుమారి**

*(గత సంచిక తరువాయి)*

మధురస్మృతులతో పొంగిపోతూ టేబుల్ పైనవున్న ఫోటో అందుకుని పైటతో తుడిచి కళ్ళు తుడిచి ఫోటోలో వున్న రామ్ చరణ్ వైపు ఆరాధనగా చూస్తూ పెదాలు తాకించింది ఎప్పుడు వచ్చాడో ఏమో ! "సీతా !" అంటూ ముందుకు వంగాడు రామ్

ఆ రోజు రామ్‌చరణ్ స్టాఫ్ రూములోకి పోతుండగా ఓ మూల తెలుగు లెక్చరర్ బల్లపై తల ఆనించుకొని వుంది ఆ తీరు కన్నులు చూసి ఏడుస్తున్నదని తెలుసుకున్నాడు ఒకసారి పునీత అలాగే ఏడుస్తుంటే వెళ్ళి పలుకరించాడు పునీత ఎంతమంచిది అలాటి స్త్రీ దొరకటం అపూర్వం మాణిక్యం లాంటిదాన్ని మట్టిపాలు చేశాడు గోపాల్ జాలి-ప్రేమ-మమత పుష్పిరిగొనగా పునీతను అక్షణమందే చూడాలనిపించింది ఇంటికి వెళ్ళాడు

పనిమనిషి బయటకూర్చుని వుంది "అమ్మగారు ఆస్పత్రికి వెళ్ళింది" అని చెప్పింది

"ఎందుకు? ఏమైంది?" అని ప్రశ్నల వర్షం కురుపిస్తుండగానే యింటిముందు రిక్షా ఆగింది చెయ్యి అందించాడు 'అపురూపంగ ఏ దేవతా హస్తమో' అన్నట్లుగ అందుకొంది.

గదిలోకి పోగానే 'పునీ! ఎందుకువెళ్ళావు?' అన్నాడు వణుకుతున్న చేతుల్లో ముఖం దాచుకుంది

"కన్నీరా? ఛా! ఛా!" అని బుజ్జగింపుగా గర్భవతినని అతి మెల్లగా చెప్పింది

శ్వాసబంధించి-కళ్ళు విప్పారించి సంభ్రమంగ చూస్తూ "సీతా!" అంటూ సందిట్లోకి చేర్చుకున్నాడు అతని ఆనందాతిశయంలో కొట్టుకుంటున్న హృదయపు స్పందన విన్నది అంత వేగంగా తనగుండె కొట్టుకుంటున్నది ఆ క్షణంలో తాను చచ్చిపోతే చాలు అనుకొంది కన్నీటి ప్రవాహాన్ని ఆపుకోచూస్తూ "రామ్! నా కడుపులోవుంది మన పాప కాదు."

"మరి ???"

'భగవాన్!' అని మూలిగింది ఎలా చెప్పాలి ఆ బిడ్డ గోపాల్ స్మృతి అని

పునీతను చుట్టిన చేతులు సడలినాయి ఆ పట్టులోని మధురిమ కారిపోతుందా! అనిపించింది కాని రామ్ చరణ్‌లోని స్నేహితుడు మేల్కొన్నాడు ఆ క్షణంలో. భార్యకి అని వున్న ఆ తలను నిమిరాడు వోదార్పుగా

ఆ రాత్రి రామ్‌చరణ్ నిద్రపోతున్నా మనస్సు నిద్రపోలేక పోయిందని ప్రక్కనే పడుకున్న నిదపోని పునీత తెలుసుకుంది

తెల్లవారింది కళ్ళు తెరిచి చూసిన రామ్ కళ్ళకి పునీత కనపించింది

మెల్లిగా నవ్వాడు చేతులు చాచాడు మామూలుగా హృదయంపై వాలిపోయి వెక్కివెక్కి ఏడ్చింది "నన్నేం చేయమంటారో చెప్పండి నన్ను పంపేస్తారా? ఏ శిక్ష అయినా విధించండి మీ ముందునుంచి నన్ను పంపకండి' అంది వెక్కిళ్ళ మధ్య

రామ్‌చరణ్ గొంతు బొంగురు పోయింది అతని కన్నులు నీటిలోనిండి మసకగా అయ్యాయి

"పిచ్చిపిల్లా! సీతా! నీవు నా భార్యవి నేనే కాదు నా ప్రాణం వుండగా ఆ భగవంతుడుకూడ నా నుండి నిన్ను వేరుచేయలేడు" వీపు నిమురుతూ దగ్గరగా-మరీ దగ్గరగా హత్తుకున్నాడు తీగలా పెనవేసుకు పోయింది పునీత

**జైల్లో షష్టిపూర్తి**

జాన్సన్ వాండికి గ్రిగ్స్‌బి అన్న ఆసామి ఇటీవలనే ఇండియానా జైలునుంచి 66 సంవత్సరాల శిక్ష అనుభవించి విడుదలయ్యాడు "నేను యిప్పుడే పుట్టినట్లుగా అనిపిస్తోంది" అన్నాట్ట ఆయనగారి జైలు జీవితం 1908 ఆగస్టు 5 వ తేదీన ప్రారంభమైందట 66 ఏళ్ళ జైలు శిక్ష అనుభవించి లోగడ రికార్డును అధిగమించాట్ట లోగడ రికార్డు 64 ఏళ్ళు రివర్ హానెక్ 1899 నుంచి 1963 వరకూ జైల్లో వున్నాట్ట!

చెప్పులు వేసుకొంటూ సీతా! లేడిడాక్టరుని పిలుచుకు వస్తాను తయారుగా వుండు" అన్నాడు

బల్లమీది పుస్తకం-పెన్ను తీసుకోస్తున్నదల్లా అక్కడే ఆగిపోయింది "డాక్టరమ్మ! ఇప్పుడెందుకు?" అంది

దగ్గరకు వెళ్ళి పునీత చెయ్యి పట్టుకొని "సీతా! బాగా ఆలోచించు నేను సామాన్య మానవుడ్ని మరొకరి బిడ్డని ప్రేమించే శక్తి సహనం నాకు ముందు ముందువుండకపోవచ్చు. ప్లీజ్! నన్ను అర్థం చేసుకో" అంటూ వెళ్ళిపోయాడు

"అలావెళ్ళిపోయిన రామ్‌చరణ్‌ని చూస్తూ వుండిపోయింది నిజమే! అతనూ మనిషే! తను పొందిన సౌఖ్యం-తనకోరకు అతనుచేసిన త్యాగాలు అతని నుంచి పొందిన ప్రేమానురాగాలు-తాను పొందిన తృప్తితో మనస్సు నిండిపోయింది ఈ కడుపులో పాప అతని పాప అయివుంటే అతను పొందే ఆనందం-గర్వం వర్ణనాతీతం అతని ప్రేమ శాశ్వతం-అతనికివుంటే బిడ్డలు ఈ యింట్లో నడయాడుతారు భార్యగా-తల్లిగా ఆ అనుభూతి మనసారా తానొక్కతే అనుభవిస్తుంది అవి పొందలేని స్త్రీలు మరలా మరలా తనను చూసి ఈర్ష్య చెందుతారు కాని ఎందుకీ బాధ! ఏదో మనస్సు పీకుతుందే! ముందు కలిగే సుఖం ముందు ఈ బాధ ఏ పాటిది? పాపం అనుకుందా మనస్సు- ఓ హృదయమా! నీకు నిజంగ హృదయంలేదు గోపాల్ అబార్షన్ చేయించ లేదూ? కడుపు వస్తుందని కన్నెపిల్లలా భయపడి నెలనెలా మాత్రలు వేసుకోలేదూ! ఎందుకా పాపపు భీతి?. తను క్రొత్తగా నిర్మించుకుంటున్న యింటిని మక్కువగా చూసింది ఈ యిల్లు తన పేరిట కొన్నాడు రామ్‌చరణ్ తన భర్త ఆస్తిపరుడు కూడ రామ్‌చరణ్ ఫోటో హృదయానికి హత్తుకుంది

భర్త రాకకై ఎదురు చూడసాగింది.

రామ్‌చరణ్ ఆలోచిస్తూ నేరుగా కాలేజీలోకి వెళ్ళాడు తానెక్కడికి వచ్చాడో మానుకున్నాడు నవ్వు వచ్చింది పునీత అన్నట్లు జ్ఞాపకశక్తి క్షీణిస్తున్నది పాఠాలు చెప్పాడు. విద్యార్థులను నవ్వించాడు! కడుపు కరకర లాడుతుండగా యింటికి చేరుకున్నాడు.

మంచంపై పడుకున్న పునీత ఎదపై ఏదో చూశాడు. ఫోటో- తన ఫోటో-పిచ్చిగ

## మనిషి నీడ

ప్రేమిస్తుంది ఆ ప్రేమలో తాను మునిగి పోతానని భయపడిపోతాడు ఆ పడుకున్న తీరు–భంగిమ చూసి మనస్సు ఆర్ద్రమై పోయింది ప్రొద్దున్న అన్న మాటలన్నీ జ్ఞాపకం వచ్చాయి పునీతకు పుట్టిన బిడ్డలు తన బిడ్డలు కారా! ఎంత అవివేకంగా ప్రవర్తించాడు ఆ క్షణం ఎంత పాప కార్యం తలపెట్టాడు పునీతను తల్లిగా ఆశీర్వదించాలి. అడుగులో అడుగు వేస్తూ వచ్చి ప్రక్కన కూర్చున్నాడు ఎదపైనున్న ఫొటో తీశాడు నుదుటిపై చెదిరి చెమటలో అతుక్కున్న ముంగురులు సవరిస్తున్న చెయ్యి ఆగిపోయింది పునీత గాఢ నిద్రలో వుందా? లేదు శాశ్వత నిద్రలో కన్నులు మూసుకున్నాయి

'ఆగిపోతుందా!' అనుకున్న గుండె తిరిగి వేగంగా – అతి వేగంగా కొట్టుకుంటూండగా ప్రక్క నలిగిన కాగితం కనుపించి తీశాడు

" రావ్! మీ నీడలో హాయిగా విశ్రమించాను "

## రంగుల వల

(12వ పేజీ తరువాయి)

ఫ్రిజ్‌లోంచి అందరికీ మంచినీళ్ళు తెచ్చి ఇచ్చాడు సుందర్రావు

ఆ తర్వాత ట్రేలో అందరికీ కాఫీ తెచ్చి ఇచ్చాడు

తాగేక తనూ వచ్చి కూర్చుని, 'ఇప్పుడు చెప్పండి' అన్నాడు చలమయ్య, భూషయ్య మొహాలు చూసుకున్నారు

సుందర్రావు విచారంగా అన్నాడు 'పోన్లెండి నేను చెపుతాను వినండి, ఈ వ్యవహారమంతా వెటకాడుఅల్లిన రంగులవలలాగ వుంది అయితే ఇదంతా నాకూ తెలీదు నేను నిర్దోషిని నిరపరాధిని నాకు అన్నగారు లేదు మేనమామలూ లేరు ఒకవేళ మీరు వేరేవ్యక్తిని, నన్నుగా పొరపాటు పడుతున్నారేమో! ఆలోచించండి' అన్నాడు

'వేరే ఎవరూకాదు మీరె ముమ్మాటికి మీరే' రుద్ధకంఠంతో అని మొహం కప్పుకుంది మంజుల

"ఈ వ్యవహారం చిత్రంగా వుంది నేను దైవసాక్షిగా చెప్తున్నాను ఈ నాటకం నాకేం తెలీదు నన్ను నమ్మండి అసలు నాకు ఆ అవసరమేలేదు ఇదంతా ఎవరు చేసారో ఎందుకు చేసారోగాని చాల భయంకరమైన ప్రయోగమే చేశారు అటువంటి వాళ్ళు ముమ్మాటికీ క్షమార్హులుకారు" అన్నాడు సుందర్రావు

కాంతమ్మ వెక్కిళ్ళ పోయింది

భూషయ్య ఏ క్షణాన్న అయినా పడిపోవటానికి సిద్ధంగా వున్నాడు

మంజుల కళ్ళు ఎర్రగా అయేయి పిచ్చి దానివలె చూసింది

సుందర్రావు విచారంగా అందర్నీ కలియ చూసాడు 'నిజంగ నేను నిర్దోషిని పాపం మీరు మోసపోయారు అందుకు యాదృచ్ఛికంగా నేను కారణం కావటం నా దురదృష్టం అందుకు నన్ను క్షమించండి ఈ విషయం గురించి ఏ సహాయం మీరు కోరినా అందుకు నేను సిద్ధంగా చేయటాన్కి వున్నాను'

చలమయ్య మొహంలో ఆశారేఖ తొంగి చూసింది భూషయ్య ఆశగా అర్థవంతంగా చలమయ్య మొహంలోకి చూసాడు

'జరిగిందంతా ఒక పీడకల అనుకుందాం? మేమూ మర్చిపోతాం డాక్టర్! మీరూ మరిచిపోండి పోతే జరగవలసిందాన్ని గురించి ఆలోచించటం విజ్ఞుల లక్షణం ఇప్పటికీ మా అమ్మాయి మిమ్మల్నే నమ్ముకుంది చెప్పాంగదా! మీరు కోరిన కట్నం ఇస్తాం మీరు మా సంబంధం అంగీకరించండి అందరం ఎంతో సంతోషిస్తాము' అన్నాడు చలమయ్య

'మళ్లా ఈ నెల దాటితే ముహూర్తాలు లేవంటున్నారు' అన్నాడు భూషయ్య ఆనందంగా, ఆదుర్దాగా

డాక్టర్ విచారంగా అన్నాడు 'క్షమించండి అందుకు నేను అర్హుడ్నికాను'

'ఏ? మీకేం తక్కువని? మా అందరికీ మీరు నచ్చారు మీ గుర్తించి మా కెవరికీ ఏ అనుమానాలూ, అపోహలూ లేవు మీరు వూ అనండిచాలు' అంటూ బలవంతం చేసాడు చలమయ్య

డాక్టరనా, అతని అంతస్తూ, అతని ప్రవర్తనా చలమయ్యకికూడా బాగా నచ్చాయి చలమయ్య అంత సూటిగా వ్యవహారం చెయ్యటం భూషయ్యకి కూడా నచ్చి తమ్ముడ్ని ప్రశంసాపూర్వకంగా చూసాడు

కాంతమ్మా, జాలిగా ఆశగా డాక్టరువంక చూసారు డాక్టర్ విషాదంగా నవ్వాడు. నవ్వి అన్నాడు 'క్షమించండి నాకు రెండేళ్ళ క్రితమే పెళ్ళయింది ఒక పాప కూడా వుంది వుండండి పరిచయం చేస్తాను' అని 'సుందరీ!' అని పిల్చాడు డాక్టర్ లోపల్నుంచి ఏడాది పాపాయిని ఎత్తుకుని ఒక యువతి వచ్చింది అందరికీ నమస్కరించింది

మంజుల మొదలు నరికిన పూలచెట్టులా పడిపోయింది

ఫస్టుఎయిడ్‌చేసి ఆమెకి స్పృహ తెప్పించాడు సుందర్రావు

'క్షమించండి డాక్టర్. మేం దగా పడ్డ వాళ్ళం అందువల్లనే మీకూ శ్రమ ఇచ్చాం మరి వస్తాం' అని లేచాడు చలమయ్య

భూషయ్య నోట మాట రాలేదు.

కారులో కాంతమ్మ శోకాలు తీసింది


**BRIDE ... ?**

**A VERY BEAUTIFUL,** well built, happy and noble minded, smart and highly cultured **BRIDE** with **FAIR** complexion, tender and affectionate disposition and exceptional manners (any graduate, height between 5' 3" and 5' 8", age below 24) from a Respectable Reddy family or any highly cultured and appreciable decent family...wanted for a bachelor **M S (U S.A )** with a similar outlook and belonging to a decent Reddy family and now working in California Appropriate persons or families may send their replies with full details of the Bride to

**MR REDDY, P O BOX 1548, LOS ANGELES, CALIF. 90028, U S A**